# జనవాహిని






ప్రచురణ :తెలంగాణ, సంపుటి-08 సంచిక :85 సోమవారం 22 , జనవరి, 2024 పేజీలు : 8 వెల : 2/-


# బీఆర్ఎస్‌ను ఖతం చేసే కుట్ర



**మొన్న బీజేపీ నేత బండి సంజయ్ అన్నారు..**
**మోదీకి, రేవంత్‌కు భయపడం..**
**బీఆర్ఎస్‌ను ఏమీ చేయలేరు**
**మేం మరో 8 స్థానాలు గెలిచి ఉంటే హంగ్ ఏర్పడేది**
**'మల్కాజిగిరి' బీఆర్ఎస్ సన్నాహక సమావేశంలో కేటీఆర్**

హైదరాబాద్, జనవరి 21 "బీఆర్ఎస్ పార్టీని ఖతం చేయాలని బీజేపీ, కాంగ్రెసలు కుట్ర పన్నుతున్నాయి. మొన్న బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ ఇదేమాట అన్నారు. ఆదివారం ఆంధ్రజ్యోతి దినపత్రికలో ఆ సంస్థ అధినేత రాధాకృష్ణ రాసిన కొత్త పలుకు వ్యాసంలోనూ ఇదే చెప్పారు. తెలంగాణ గొంతుక అయిన మా పార్టీని ఖతం చేయడం ఎవరి వల్లా కాదు" అని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో మల్కాజిగిరి లోక్‌సభ నియోజకవర్గ బీఆర్ఎస్ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఇందులో పార్టీ ముఖ్య నేతలు హరీశ్‌రావు, కె.కేశవరావు, పోచారం శ్రీనివాసరెడ్డి, కడియం శ్రీహరి, ఆ పార్లమెంటు నియోజకవర్గానికి చెందిన ఎమ్మెల్యేలు, పార్టీ నేతలు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్


వివరాలు 2లో..


# భయపడుతున్నారా సార్..!

**వైఎస్సార్ బిడ్డ ఎవరికీ భయపడదు. ప్రభుత్వం కావాలనే నా కాన్వాయ్‌ను అడ్డుకుంది. అంటే కాంగ్రెసుకు భయపడుతున్నట్లే కదా! భయపడుతున్నారా సార్?**
**-జగన్‌కు షర్మిల సూటి ప్రశ్న**



ప్రమాణ స్వీకారానికి బయల్దేరిన షర్మిల కాన్వాయ్ విజయవాడలో అడుగుపెట్టగానే అడ్డంకులు ఎదురయ్యాయి. వాహన శ్రేణిని ఎనికేపాడు వద్ద జాతీయ రహదారిపై పోలీసులు అడ్డుకున్నారు. ఆమె కారు ముందు, వెనుక ఉన్న ఎస్కార్ట్ వాహనాలను విజయవాడ వైపు వదిలి... ఆ తర్వాత వచ్చే వాహనాలను తాడిగడప 100 అడుగుల రోడ్డులోకి వెళ్లాలని సూచించారు. వాహనాలను అడ్డుకున్నారని తెలిసిన షర్మిల తన కారును అక్కడే ఆపేశారు. పోలీసుల తీరుకు నిరసనగా పీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షురాలు సుంకర పద్మశ్రీ, కార్యకర్తలు జాతీయ రహదారిపై బైఠాయించారు. 'వైఎస్సార్ బిడ్డ ఎవరికీ భయపడదు. ప్రభుత్వం


వివరాలు 2లో..


# ఏప్రిల్‌లో లోక్‌సభ ఎన్నికలు

**తెలుగు రాష్ట్రాల్లో ఒకేసారి జరిగే చాన్స్**
**బీఆర్ఎసకు ఓటేస్తే మూసీలో వేసినట్లే**
**కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్‌రెడ్డి**


వివరాలు 2లో..






# శతాబ్దాల కల సాకారం కాబోతున్న వేళ..

ఎన్నో శతాబ్దాల కల సాకారం కాబోతున్నది. జన్మస్థలమైన అయోధ్యలో రామ మందిరంలో స్వామివారి సాక్షాత్కరం కాబోతున్నది. మరికొద్ది గంటల్లో జరిగే ప్రాణ ప్రతిష్ఠ వేడుక జరుగనున్నది. ఇందుకు శ్రీరామజన్మభూమి క్షేత్ర ట్రస్ట్ అన్ని ఏర్పాట్లు చేసింది. వేడుకకు ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దింది. భారత్‌తో పాటు యావత్ ప్రపంచ దేశాలు ప్రాణ ప్రతిష్ఠ చారిత్రక ఘట్టం కోసం ఎదురుచూస్తున్నది. సోమవారం ప్రాణ


వివరాలు 2లో..




# రోజుకు 3 సభలు.. రెండు నెలల్లో రాష్ట్రవ్యాప్తంగా పర్యటనలు.



# బీఆర్ఎస్‌ను ఖతం చేసే కుట్ర

హైదరాబాద్, జనవరి 21 "బీఆర్ఎస్ పార్టీని ఖతం చేయాలని బీజేపీ, కాంగ్రెసలు కుట్ర పన్నుతున్నాయి. మొన్న బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ ఇదేమాట అన్నారు. ఆదివారం ఆంధ్రజ్యోతి దినపత్రికలో ఆ సంస్థ అధినేత రాధాకృష్ణ రాసిన కొత్త పలుకు వ్యాసంలోనూ ఇదే చెప్పారు. తెలంగాణ గొంతుక అయిన మా పార్టీని ఖతం చేయడం ఎవరి వల్లా కాదు" అని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో మల్కాజిగిరి లోక్‌సభ నియోజకవర్గ బీఆర్ఎస్ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఇందులో పార్టీ ముఖ్య నేతలు హరీశ్‌రావు, కె.కేశవరావు, పోచారం శ్రీనివాసరెడ్డి, కడియం శ్రీహరి, ఆ పార్లమెంటు నియోజకవర్గానికి చెందిన ఎమ్మెల్యేలు, పార్టీ నేతలు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ ఇటీవల ప్రధాని మోదీని సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క కలిసినపుడు.. బీఆర్ఎసను ఫినిష్ చేసేందుకు పూర్తిగా సహకరిస్తానని ఆయన అన్నట్లు.. రాధాకృష్ణ చెప్పారన్నారు. ఇదే నిజమైతే.. బీజేపీ, కాంగ్రెస్ ఒక్కటేనని రుజువు అవుతోందని పేర్కొన్నారు. మోదీ-అదానీ ఒక్కటే అని ఢిల్లీలో విమర్శించే కాంగ్రెస్.. దావోసలో అదే అదానీతో కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టుబడుల ఒప్పందం కుదుర్చుకున్నదని, తమ ప్రభుత్వ హయాంలో అదానీకి అవకాశమే ఇవ్వలేదని చెప్పారు. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా.. బీజేపీకి బీఆర్ఎస్ బీటీమ్ కాదనే విషయాన్ని రాష్ట్ర ప్రజలు, పార్టీ కార్యకర్తలు గుర్తించాలన్నారు. ఉద్యమ సమయం నుంచి ఎన్నో ఆటంకాలను ఎదుర్కొన్న తమ పార్టీని ఇక్కడి ప్రజలకు దూరం చేయలేరని, ప్రధాని మోదీకి, సీఎం రేవంత్‌రెడ్డికి తమ పార్టీ భయపడేది కాదన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో తక్కువ ఓట్లతో 14 సీట్లు కోల్పోయామని, బీఆర్ఎస్ మరో ఏడెనిమిది స్థానాలు అదనంగా గెలిచి ఉంటే.. తెలంగాణలో హంగ్ సర్కార్ ఏర్పడేదని కేటీఆర్ అభిప్రాయపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ కన్నా.. కాంగ్రెస్ కేవలం నాలుగు లక్షల ఓట్లు ఎక్కువ సాధించిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ దొంగ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిందని, ప్రజలు ఇప్పుడిప్పుడే వాస్తవాలు తెలుసకుంటున్నారని చెప్పారు.

## హామీల అమలుకు ఒత్తిడి తేవాలి

200 యూనిట్లలోపు వచ్చిన విద్యుత్ బిల్లులను జనవరి నుంచి కట్టొద్దని సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి గత నవంబరు నుంచే అన్నారని కేటీఆర్ తెలిపారు. ప్రస్తుతం తాను వారి మాటలనే గుర్తు చేస్తున్నానని పేర్కొన్నారు. తాను కరెంటు బిల్లులు కట్టొద్దంటే విధ్వంసకర మనస్తతత్వం అని అంటున్నారని మండి పడ్డారు. నిజాలు మాట్లాడితే విధ్వంసకర మనస్తత్వమా అని కేటీఆర్ ప్రశ్నించారు. ఇక నుంచి కరెంటు బిల్లులను కాంగ్రెస్ నేత సోనియా గాంధీకి పంపుదామని, ఇందుకోసం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, నాయకులు, కార్యకర్తలు సమాయత్తం కావాలన్నారు. నిరుద్యోగ భృతిపై తప్పించుకున్నట్లే.. పాలమూరు- రంగారెడ్డి జాతీయ హెూదాపై కాంగ్రెస్ మాట మార్చిందని మండిపడ్డారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా తప్పించుకునే ప్రయత్నం చేస్తోందన్నారు. హామీలను పూర్తిస్థాయిలో అమలు చేసే విధంగా.. ఇప్పటి నుంచే రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కార్యకర్తలకు సూచించారు. కాంగ్రెస్ సర్కారు తీరును ఎండగట్టేందుకు సమాచార హక్కు (ఆర్టీఐ) చట్టాన్ని వాడుకోవాలని పార్టీ శ్రేణులకు



పిలుపునిచ్చారు. ప్రగతి భవన్‌లో విలాసవంతమైన సౌకర్యాలున్నాయంటూ దుష్ప్రచారం చేశారని, ఇప్పుడు డిప్యూటీ సెం భట్టి అందులోనే ఉంటున్నారని, అక్కడ విలాసాలే ఉంటే.. ఆయన టాం టాం వేసేవారు కదా అని అన్నారు.

## మూడు నెలలకోసారి కమిటీల సమావేశం

బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులపై కాంగ్రెస్ వాళ్లు తప్పుడు కేసులు పెడుతున్నారని, పార్టీ లీగల్‌సెల్ అందరికీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పార్టీ కమిటీలు పూర్తిగా వేయకపోవడం వల్ల నష్టం జరిగిందని, గతంలో జరిగిన పొరపాట్లు ఇక ముందు ఉండవని చెప్పారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు కమిటీలు ఏర్పాటు చేస్తామన్నారు. మూడు నెలలకోసారి అన్ని కమిటీల సమావేశం నిర్వహించకుందామని తెలిపారు.

## బీజేపీ, కాంగ్రెస్ కుమ్మక్కు: హరీశ్

"కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి మార్చి నెల 17తో వంద రోజులు పూర్తవుతుంది. అప్పటికి పార్లమెంటు ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తుంది. ఈ లోపే కాంగ్రెస్ వాళ్లు చెప్పినట్లుగా ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి" అని మాజీ మంత్రి హరీశ్ రావు డిమాండ్ చేశారు. ఎన్నికల కోడ్ బూచిని చూపించి.. ప్రజలికిచ్చిన హామీలను వాయిదా వేసే ప్రయత్నంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందన్నారు. కర్ణాకలో ఉన్న పరిస్థితే తెలంగాణలోనూ ఉంటుందని, వారిచ్చిన 420 హామీల్లో పావలా వంతు కూడా నెరవేర్చలేదని పేర్కొన్నారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో బీజేపీ, కాంగ్రెస్ కుమ్మక్కు రాజకీయాలకు పాల్పడుతున్నాయని, ఆ రెండు పార్టీల డ్రామాలు ఎండగట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పార్టీ అధికారంలో లేదని కార్యకర్తలు కుంగిపోవద్దని, భవిష్యత్తులో అధికారం బీఆర్ఎస్సేనని చెప్పారు. మల్కాజిగిరి లోక్‌సభ స్థానంలో బీఆర్ఎసను గెలిపించి మన సత్తా చాటాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీని వంద మీటర్ల లోతులో బొందపెడతానని రేవంత్ వ్యాఖ్యానించడం సరికాదని, ఆయనే కాదు.. వాళ్ల అయ్య నుంచి కూడా కాదన్నారు. తమ పార్టీని బొంద పెట్టే మొనగాడు ఈ భూమ్మీద పుట్టలేదని పేర్కొన్నారు.

# శతాబ్దాల కల సాకారం కాబోతున్న వేళ.. అయోధ్యలో ప్రాణ ప్రతిష్ఠ జరిగేదిలా..!

ఎ ఎన్నో శతాబ్దాల కల సాకారం కాబోతున్నది. జన్మస్థలమైన అయోధ్యలో రామ మందిరంలో స్వామివారి సాక్షాత్కరం కాబోతున్నది. మరికొద్ది గంటల్లో జరిగే ప్రాణ ప్రతిష్ఠ వేడుక జరుగనున్నది. ఇందుకు శ్రీరామజన్మభూమి క్షేత్ర ట్రస్ట్ అన్ని ఏర్పాట్లు చేసింది. వేడుకకు ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దింది. భారత్‌తో పాటు యావత్ ప్రపంచ దేశాలు ప్రాణ ప్రతిష్ఠ చారిత్రక ఘట్టం కోసం ఎదురుచూస్తున్నది. సోమవారం ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం ఎలా జరుగుతుంది.. ఏయే క్రతువులు నిర్వహిస్తారో తెలుసుకునేందుకు అందరూ ఆసక్తి చూపుతున్నారు.

మంగళ ధ్వనితో మొదలు..

శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ప్రకారం.. అయోధ్యలోని శ్రీరామ జన్మభూమిలో జరిగే ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమంలో ఉదయం 10 గంటల నుంచి 'మంగళ ధ్వని'తో మొదలవుతుంది. దాదాపు రెండుగంటల పాటు వివిధ రాష్ట్రాలకు చెందిన 50 మందికిపైగా కళాకారులు సంగీత వాయిద్యాలతో శ్రీరాముడికి నీరాజనం అర్పించనున్నారు. న్యూఢిల్లీలోని కేంద్రీయ సంగీత నాటక అకాడమీ సహకారంతో యతీంద్ర మిశ్రా సంగీత ప్రదర్శన జరుగనున్నది. ఇందులో వివిధ రాష్ట్రాలకు చెందిన సంగీత వాయిద్యాలతో ప్రదర్శన ఉంటుంది. యూపీ నుంచి పఖావాబ్, బాన్సూర్, ఢోలక్.. ఒడిశా నుంచి మర్దల్, కర్నాటక నుంచి వీణ, మధ్యప్రదేశ్ నుంచి సంతూర్, ఆంధ్రప్రదేశ్ నుంచి ఘటం (కుండలతో సంగీతం వాయించడం), జార?ండ్ నుంచి సితార్, తమిళనాడు నుంచి నాదస్వరం, తవిల్, మృందంగం తదితర సంగీత వాయిద్యాలతో రాముడికి నీరాజనం అర్పించనున్నారు.

10.30 గంటల్లోపే అతిథులకు ఎంట్రీ..

ప్రాణ ప్రతిష్ఠకు దేశ విదేశాల నుంచి అతిథులు హాజరుకానున్నారు. రాత్రి 10.30 గంటలకు రామజన్మభూమి కాంప్లెక్‌లోకి ప్రవేశించాల్సి ఉంటుంది. శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్రం జారీ చేసే అడ్మిట్ కార్డు ద్వారానే ఎంట్రీ ఉంటుంది. అతిథులు ఆహ్వాన పత్రిక ద్వారా మాత్రమే ఎంటీ ఉండదు. ఎంట్రీ కార్డ్‌లోని %ు=% కోడ్‌తో సరిపోలితేనే కాంప్లెక్స్‌లోకి ప్రవేశం ఉంటుంది.

మధ్యాహ్నం 12.20 గంటలకు ప్రాణ ప్రతిష్ఠ..

సోమవారం మధ్యాహ్నం 12:20 గంటలకు ప్రాణ ప్రతిష్టా కార్యక్రమం ప్రారంభమవుతుంది. ప్రధాన పూజ అభిజీత్ ముహూర్తంలో ప్రారంభిస్తారు. కాశీ పండితుడు గణేశ్వర్ శాస్త్రి ద్రవిడ్ రామ్‌లల్లా ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమానికి ముహూర్తం నిర్ణయించారు. అభిజిత్ ముహూర్తం, ఇంద్రయోగం, మృగశిర నక్షత్రం, మేష లగ్నం, వృశ్చిక నవాంశలలో పౌషమాస ద్వాదశి తిథి (22



జనవరి 2024)న జరుగుతుంది.

84 సెకన్ల శుభ సమయం

శుభ ముహూర్తం మధ్యాహ్నం 12:29 నుంచి 12:30 32 సెకన్ల వరకు ఉంటుంది. అంటే ప్రాణ ప్రతిష్టకు శుభముహూర్తం 84 సెకన్లు మాత్రమే. ప్రధాని నరేంద్ర మోదీ శ్రీరామ్‌లల్లా విగ్రహానికి ప్రతిష్ఠాపన చేయనున్నారు. కాశీకి చెందిన ప్రముఖ వేద ఆచార్య గణేశ్వర్ ద్రవిడ్, ఆచార్య లక్ష్మీకాంత దీక్షిత్ ఆధ్వర్యంలో 121 మంది పండితులు ఈ క్రతువును నిర్వహిస్తారు. 150కిపైగా సంప్రదాయాలు, 50కిపైగా గిరిజన, తీర, ద్వీపం, తదితర సంప్రదాయాలకు చెందిన సాధువులు, ప్రముఖులు హాజరుకానున్నారు.

ఒంటిగంటలో కార్యక్రమం పూర్తి..

రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ మాట్లాడుతూ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం మధ్యాహ్నం 1 గంటలోపు పూర్తవుతుందని వెల్లడించారు. పూజా కార్యక్రమాలన్నీ ముగిసిన తర్వాత ప్రధాని నరేంద్ర మోదీ, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, సంఘ్ చీఫ్ మోహన్ భగవత్ సందేశం ఇవ్వనున్నారు. శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు అధ్యక్షుడు మహంత్ నృత్య గోపాల్ దాస్ ఆశీస్సులు అందజేయనున్నారు.

నాలుగు గంటలు అయోధ్యలోనే ప్రధాని..

ప్రధాని మోదీ నాలుగు గంటల పాటు అయోధ్యలోనే ఉండనున్నారు. ఉదయం 10.25 గంటలకు అయోధ్య విమానాశ్రయానికి, 10.55 గంటలకు రామజన్మభూమికి చేరుకుంటారు. ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం 1 గంటకు సభను ఉద్దేశించి ప్రసంగిస్తారు. 2.10 గంటలకు కుబేర్ తిలాను సందర్శించిన తర్వాత తిరిగి ఢిల్లీకి చేరుకుంటారు.

# భయపడుతున్నారా సార్..!



ప్రమాణ స్వీకారానికి బయల్దేరిన షర్మిల కాన్వాయ్ విజయవాడలో అడుగుపెట్టగానే అడ్డంకులు ఎదురయ్యాయి. వాహన శ్రేణిని ఎనికేపాడు వద్ద జాతీయ రహదారిపై పోలీసులు అడ్డుకున్నారు. ఆమె కారు ముందు, వెనుక ఉన్న ఎస్కార్ట్ వాహనాలను విజయవాడ వైపు వదిలి... ఆ తర్వాత వచ్చే వాహనాలను తాడిగడప 100 అడుగుల రోడ్డులోకి వెళ్లాలని సూచించారు. వాహనాలను అడ్డుకున్నారని తెలిసిన షర్మిల తన కారును అక్కడే ఆపేశారు. పోలీసుల తీరుకు నిరసనగా పీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షురాలు సుంకర పద్మశ్రీ, కార్యకర్తలు జాతీయ రహదారిపై బైఠాయించారు. 'వైఎస్సార్ బిడ్డ ఎవరికీ భయపడదు. ప్రభుత్వం కావాలనే నా కాన్వాయ్‌ను అడ్డుకుంది. అంటే కాంగ్రెసకు భయపడుతున్నట్లే కదా! భయపడుతున్నారా సార్' అని సూటిగా జగన్‌ను ప్రశ్నించారు. రాష్ట్రంలో నియంత పాల న సాగుతోందని ధ్వజమెత్తారు. షర్మిల ఆందోళనకు దిగడంతో పోలీసులు చేసేది లేక మిగిలిన వాహనాలను అనుమతించారు. ఆ తర్వాతా జగన్‌పై షర్మిల స్పందించారు. జగన్‌రెడ్డీ అని సంబోధించడాన్ని వైసీపీ వాళ్లు వ్యతిరేకిస్తున్నారని విలేకరులు ప్రస్తావించగా.. 'జగన్‌రెడ్డి గారు.. జగన్‌రెడ్డి గారు అంటే కూడా అభ్యంతరం ఉందా' అని ఎదురుప్రశ్నించారు.

# ఏప్రిల్‌లో లోక్‌సభ ఎన్నికలు




హైదరాబాద్, జనవరి 21 తెలుగు రాష్ట్రాల్లో ఏప్రిల్ మొదటి వారంలో లోక్‌సభ ఎన్నికలు జరిగే అవకాశం ఉందని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి వెల్లడించారు. ఇందుకు అనుగుణంగా వచ్చే నెలలో ఎన్నికల షెడ్యూల్ వెలువడే అవకాశం ఉందని చెప్పారు. కిందటిసారి ఎన్నికల సంఘం జారీ చేసిన షెడ్యూల్ ప్రకారం ఏప్రిల్ మొదటి వారంలో ఎన్నికలు జరగవచ్చని అన్నారు. ఎవరు బాధపడ్డా మూడోసారి మోదీ ప్రధాని కావడం ఖాయమని తెలిపారు. ఆదివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గానికి చెందిన వివిధ పార్టీల నాయకులు బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడారు. దేశ వ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో కాంగ్రెసకు ఒక్క సీటు కూడా వచ్చే అవకాశం లేదని తెలిపారు. ఆరు గ్యారెంటీలపై రాష్ట్ర ప్రభుత్వానికి రోడ్ మ్యాప్ లేదని.. ఎప్పుడు అమలు చేయాలో వారికే తెలియడం లేదని విమర్శించారు. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎసకు ఒక్క ఓటు వేసినా మూసీలో వేసినట్లే అని, ఆ పార్టీ తరఫున ఒక్క ఎంపీ గెలిచినా రాష్ట్రానికి వచ్చే లాభమేమీ ఉండదని చెప్పారు.

## రోజుకు 3 సభలు.. రెండు నెలల్లో రాష్ట్రవ్యాప్తంగా పర్యటనలు.. అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా పవన్ కళ్యాణ్ ప్లాన్!

వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ప్రజలకు వీలైనంత దగ్గరయ్యేందుకు వచ్చే రెండు నెలల పాటు రాష్ట్రవ్యాప్తంగా భారీ బహిరంగ సభలను నిర్వహించాలని నిర్ణయించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఐదు జోన్లుగా విభజించి.. దాదాపు అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలు కవర్ చేసేవిధంగా.. ఈ బహిరంగ సభలు నిర్వహించేలా ప్రణాళికలు రూపొందించామని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ తెలిపారు. ప్రతి రోజు మూడు సభల చొప్పున.. మార్చి నెలాఖరులోగా అన్ని నియోజకవర్గాల్లో పర్యటించేలా ప్లాన్ చేశామని చెప్పారు. ఆదివారం మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో జనసేన పార్టీ ఎన్నికల కార్యక్రమాల నిర్వహణ జోనల్ కమిటీతో నాదెండ్ల మనోహర్ సమావేశమై.. వారికి దిశా నిర్దేశం చేశారు. పవన్ కళ్యాణ్ క్షేత్రస్థాయి పర్యటనలను విజయవంతం చేయాలని సూచించారు. ఉత్తరాంధ్ర, గోదావరి, సెంట్రల్ ఆంధ్ర, రాయలసీమ జోన్-1, రాయలసీమ జోన్-2 ఇలా రాష్ట్రాన్ని ఐదు భాగాలుగా విభజించి.. ఎన్నికల కార్యక్రమాల కోసం 191 మందితో కమిటీలు వేశామని నాదెండ్ల మనోహర్ తెలిపారు. కార్యకర్తలు అందరూ సమన్వయంతో పనిచేసి.. పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేయాలని సూచించారు. పవన్ కళ్యాణ్ సభలకు తరలివచ్చే లక్షలాది మంది అభిమానులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని కోరారు. అలాగే పవన్‌కళ్యాణ్ క్షేత్రస్థాయి పర్యటనకు వచ్చిన సమయంలో.. ఆయనకు సమస్యలు చెప్పుకునేలా.. బాధితులతో మాట్లాడేవిధంగా ఏర్పాట్లు చేయాలన్నారు.పార్టీ కోసం పనిచేసే ప్రతి ఒక్కరిని గుండెల్లో పెట్టుకుంటాంజనసేన పార్టీ కోసం క్షేత్రస్థాయిలో నిస్వార్థంగా పనిచేసిన ప్రతి జన సైనికుడు, వీర మహిళలను పార్టీ గుర్తిస్తుందని నాదెండ్ల మనోహర్ తెలిపారు. అంకిత భావంతో పనిచేసే నాయకులు చాలామంది పార్టీలో ఉన్నారని అన్నారు. వారిలో కొందరు స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశం ఉపయోగించుకున్నారని తెలిపారు. మరికొంతమంది పలు రాజకీయ కారణాల వల్ల ముందుకు రాలేకపోయారని తెలిపారు.

# ఓటర్ జాబితాను జాగ్రత్తగా పరిశీలించాలని - జిల్లా కలెక్టర్





**కామారెడ్డి ప్రతినిధి, జనవరి 21 జనవాహిని** ఓటర్ జాబితా ప్రత్యక్ష సవరణ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న ప్రత్యేక ప్రచార కార్యక్రమంలో బిఎల్వోలు ఓటర్ జాబితాను జాగ్రత్తగా పరిశీలించాలని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి పాటిల్ సూచించారు ఆదివారం థర్డ్ వై మండల కేంద్రంలో, ఎర్రపాడు గ్రామంలోని పోలింగ్ కేంద్రాలను అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమగ్ర ఓటర్ జాబితా రూపకల్పనకు అర్హులైన ప్రతి ఒకరిని ఓటరుగా నమోదు చేయించాలని 18సంవత్సరాలు నిండిన యువత అలాగే వికలాంగులు, థర్డ్ జెండలర్ నమోదుకు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ప్రముఖులు, రాజకీయ పార్టీల ప్రతినిధుల ఓటర్ల పేర్లు గల్లంత కాకుండా జాబితాలను పరిశీలించుకోవాలన్నారు. ఓటర్ జాబితాను ఆయా పోలింగ్ కేంద్రాలలో ప్రదర్శించాలని సూచించారు. ఓటర్ జాబితాలో చనిపోయిన ఓటర్లు,100 గ్రూప్ పైగా వయసున్న ఓటర్లు, ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన ఓటరు, చిరునామా మారిన ఓటల్లపై ఎక్కువ దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు చనిపోయిన, వలస వెళ్లి ఓటరు, ఇతర ఓటర్ల విషయంలో పూర్తి జాగ్రత్తగా పరిశీలించాలనీ కలెక్టర్ తెలిపారు. ఓటర్ జాబితా పై వచ్చిన అభ్యంతరాలపై దృష్టి కేంద్రీకరించాలని పేర్కొన్నారు

# లెనిన్ ప్రపంచ దేశాల కమ్యూనిస్టులకు మార్గదర్శి ఆదర్శనీయుడు



**దేవరుప్పుల జనవరి 21 జనవాహిని**

రష్యా విప్లవ నిర్మాత విఐ లెనిన్ విప్లవ వారసత్వం పుణికిపుచ్చుకుందామని కమ్యూనిస్టు శ్రేణులకు యంయల్ పిఐ (రెడ్ ఫ్లాగ్) రాష్ట్ర నేత దొంతి రాజేష్ కన్నా పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని కామారెడ్డిగూడెం స్టేజి వద్ద ఉన్న షేక్ బందగి స్తూపం దగ్గర విఐ లెనిన్ మహాశయని విగ్రహాన్నికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. అనంతరం యంయల్ పిఐ (రెడ్ ఫ్లాగ్) మూడవ రాష్ట్ర మహాసభల సందర్భంగా కరపత్రాన్ని ఆవిష్కరించారు. మహాసభలను లెనిన్ శతాబ్ది ఉత్సవాలు నేపథ్యంలో నిర్వహిస్తున్నామని ఆయన ప్రపంచంలోని అన్ని దేశాల కమ్యూనిస్టు శ్రేణులకు మార్గదర్శి ఆదర్శనీయుడన్నారు. కేవలం 54 సంవత్సరాల వయసులో రష్యాలో విప్లవం విజయవంతం చేసి సరిహద్దు దేశాలలో కూడా విప్లవ భావాలు వెదజల్లి యునైటెడ్ సోవియట్ సోషలిస్టు రిపబ్లిక్ ఆఫ్ రష్యాని ఏర్పాటు చేసిన ఘనత లెనిన్ మహాశయని ఆయన గొప్పతనాన్ని కీర్తించారు. ఆ తర్వాత ప్రపంచంలో కమ్యూనిస్టు దేశాలుగా అనేక దేశాలను రష్యా బాటలో నిలబెట్టిన ఘనత లెనిన్ మహాశయనిదని చెప్పారు. అలాంటి గొప్ప విప్లవ నేతను స్మరిస్తూ కమ్యూనిస్టులందరు నూతన ఉత్సాహంతో పని చేయాలని రాజేష్ కన్నా కమ్యూనిస్టు శ్రేయోభిలాషులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు మాన్యపు బుజేందర్, ఎండి కాశీం, జిల్లా నాయకులు తూర్పాటి సారయ్య, ఎండి పాషా,ఎండి మున్నా, తదితరులు పాల్గొన్నారు.

# కలవర్టు దాటుతుండగా కూలీల ట్రాక్టర్ బోల్తా....



**జనవాహిని ప్రతినిధి జనవరి 21**

మండల పరిధిలోని చింతకాని నేరడ మార్గం సమీపంలో రోజువారి కూలి పని ముగించుకుని సాయంత్రం తిరిగి ఇంటికి వస్తున్న సందర్భంలో కల్వర్టుని దాటుతుండగా కూలీలతో ఉన్న ట్రాక్టర్ అదుపు తప్పి బోల్తా పడింది అందులో దాదాపు 20 మంది కూలీలు ఉండగా వారిలో ఐదుగురు గాయాల పాలయ్యారు ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించడం జరిగింది...





# అవినీతి సహించేది లేదు

## - పచ్చని పల్లెల్లో రాజకీయ భేదాలు ఉండకూడదు
## - నూతన గ్రామపంచాయతీ భవనము ప్రారంభోత్సవంలో పైడి రాకేష్ రెడ్డి

**ఆర్మూర్ ప్రతినిధి, జనవరి 21, జనవాహిని**

అవినీతి చేయను అవినీతి చేస్తే ఊరుకునేది లేదని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి అన్నారు. ఆర్మూర్ నియోజకవర్గం ఆలూరు మండలంలోని రాంచంద్రపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయ నూతన భవనాన్ని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి ఆదివారం ప్రారంభించారు. అనంతరం స్థానిక పాఠశాలలో ఏర్పాటు చేసిన సభలో రాకేష్ రెడ్డి మాట్లాడుతూ రాజకీయాలు ఎన్నికల వరకు మాత్రమే అని పచ్చని పల్లెలో రాజకీయ బేధాలు లేకుండా అందరు కలిసి అభివృద్ధి చేసుకోవాలని, తను ఎమ్మెల్యేగా అవినీతి చేయను అని చేసే వాళ్ళను కూడా వదలను అని పార్టీలు వేరు మానవ సంబంధాలు వేరు అని పార్టీలకు అతీతంగా ఉండాలని, నాయకులు అందరూ ఆర్థికంగా బాగున్నారు అని ప్రజలు కూడా అలాగే ఉండాలని మొదటి సారిగా గెలిచిన తర్వాత గ్రామానికి రావడం జరిగింది అని, ప్రతి గ్రామంలో విద్య, వైద్యం, ఉపాధికి మొదటి ప్రాధాన్యం అని అన్నారు. ఈ కార్యక్రమలో ఎంపీటీసీ ప్రభాకర్, సర్పంచ్ వెంకన్న, మహేష్, సురేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.



# హుస్నాబాద్ శ్రీ సీతారామ ఆలయంలో అయోధ్య ప్రత్యక్ష ప్రసారం...



**(జనవాహిని హుస్నాబాద్ ప్రతినిధి టీ రాజేందర్)**

అయోధ్య రామ జన్మభూమిలో శ్రీరాముల వారి విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా హుస్నాబాద్ పట్టణంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆ లయంలో నేడు ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు భక్తులచే మహాపాలాభిషకంతో పాటు, సుప్రభాత సేవ, అఖండ శ్రీ రామ సంకీర్తన పఠనం, భజనలు, కోలాటాలు, అన్న ప్రసాద వితరణ, సాయంత్రం దీపాలాహంకరణ సేవ కార్యక్రమాలు నిర్వహించబడును. అయోధ్యలో శ్రీరామ ఆలయంలో విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా వీక్షించడానికి ఎల్ఈడి ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలియజేశారు.

కావున భక్తులు ఆవుపాలతో దర్శించి అభిషేక కార్యక్రమాలలో పాల్గొని శ్రీరాముని కరుణాకటాక్షాలకు పాత్రులు కావాల్సిందిగా ఆలయ కమిటీ నిర్వాహకులు కోరారు.అదేవిధంగా శ్రీ తిరుమల తిరుపతి భజన మండలి, శ్రీ సదానంద భజన మండలి, శ్రీ అలివేలు మంగ భజన మండలి వారిచే భజనలు సంకీర్తనలు నిర్వహించబడునని, శ్రీ పద్మావతి గ్రూపు వారిచే కోలాటాలు మరియు పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ కమిటి తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన మహ్మదాపూర్ సర్పంచ్ పిట్టల సంపత్





**తౌటు దిలీప్ హుస్నాబాద్ రిపోర్టర్** రాష్ట్ర రవాణా, బీసీ వెల్ఫేర్ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో మహ్మదాపూర్ సర్పంచ్ పిట్టల సంపత్ తన అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరాడు. ఆయనతో పాటు ఉప సర్పంచ్ జిల్లెల తిరుపతి రెడ్డి, వార్డ్ సభ్యులు సంగ రాజయ్య, పిట్టల రాజు, క్యాస సంతోష్, పిట్టల బాలయ్య, ఆకుల రామచంద్రం, బొల్లి తిరుపతి, దుర్గాని తిరుపతి, పొన్నం రవి, బొల్లి సుధాకర్, పి. రాజు, కొత్తూరి రమేష్ తదితరులు చేరారు

# లైన్స్ ఇంటర్నేషనల్ రీజియన్ మీట్ 2023-24 పాల్గొన్న లైన్స్ క్లబ్ సెంటినరి కాలనీ టీం సభ్యులు



**పెద్దపల్లి:రామగిరి:(జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్)**

21-01-2024 ఆదివారం రోజున పెద్దపల్లి లోని స్వరూప గార్డెన్ లో జరిగిన రీజియన్ చైర్ పర్సన్ లయన్ డాక్టర్.వోట్ల అశోక్ కుమార్. అధ్వర్యంలో జరిగిన లైన్స్ ఇంటర్నేషనల్ రీజియన్ మీట్ 2023-24 పాల్గొన్న లైన్స్ క్లబ్ సెంటినరి కాలనీ టీం సభ్యులు పాల్గొన్నారు. లైన్స్ క్లబ్ ఎల్లపుడూ పేదల సంక్షేమం కోసం పనిచేస్తుందని , కరీంనగర్ లో ఏర్పాటు చేసిన నామ మాత్రము ఫీ తో డయాగ్నొస్టిక్ కేంద్రం లో అనేక వైద్య పరీక్షలు , రెకుర్తి కంటి హాస్పిటల్ నుండి ఉచిత ఆపరేషన్ లు , ఇలా అనేక కార్యక్రమాలు చేయడం జరుగుందనీ తెలిపారు.రాబోయే రోజుల్లో లైన్స్ క్లబ్ సేవలు విస్తరిస్తామని లైన్స్ క్లబ్ , సెంటినరీ కాలనీ ప్రెసిడెంట్ మోలమురి శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ ,లయన్ క్లబ్ డైరెక్టర్ గంట వెంకటరమణ రెడ్డి,డాక్టర్.శరణ్య మారుతి,మోలమురి రాధ,కళాధర్ రెడ్డి, దొంతుల సురేష్, ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు.

జనవాహిణి
ప్రతిక్షణం ప్రజలపక్షం


# సితార మంచి మనసు..

## అనాథల కోసం 'గుంటూరు కారం' స్పెషల్ షో

టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు గారాలపట్టి సితార మరోసారి తన గొప్ప మనసు చాటుకుంది. అనాథ పిల్లల కోసం 'గుంటూరుకారం' స్పెషల్ షో ఏర్పాటు చేసింది. మహేష్ బాబు, త్రివిక్రమ్ కాంబినేషన్‌లో వచ్చిన తాజా చిత్రం 'గుంటూరుకారం' . ఈ సినిమా సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చి పాజిటివ్ టాక్‌తో స్క్రీనింగ్ అవుతుంది.

అయితే మహేష్ బాబు కుమార్తె సితార అనాథ చిన్నారుల కోసం 'గుంటూరుకారం' స్పెషల్ షో ఏర్పాటు చేసింది. మహేశ్‌బాబు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏఎంబీ సినిమాస్ వేదికగా ఈ స్పెషల్ షో ఏర్పాటు చేయగా.. ఈ స్పెషల్ స్క్రీనింగ్‌కు హాజరయ్యారు. చిన్నారులతో కలిసి గుంటూరు కారం సినిమా చూశారు. అనంతరం వారితో కలిసి ఫొటోలు దిగారు. ఇక ఇది చూసిన నెటిజన్లు మహేష్ లాగానే సితార కూడా బంగారం అంటూ కామెంట్స్ చేస్తున్నారు.





# అయోధ్య ఇప్పుడు పెండ్లి కూతురులా ముస్తాబయ్యింది: కంగనా రనౌత్

అయోధ్య నగరం పెండ్లి కూతురులా ముస్తాబయ్యిందని నటి కంగనా రనౌత్ అభివర్ణించారు. నగరంలోని పలు ప్రాంతాల్లో రామ భజనలు, యజ్ఞాలు జరుగుతున్నాయని చెప్పారు. ఇక్కడికి వచ్చి చూస్తే దేవలోకానికి వచ్చిన అనుభూతి కలుగుతున్నదని అన్నారు. ఆహ్వానించినా అయోధ్యకు రావడం ఇష్టంలేని వారి గురించి తానేమీ మాట్లాడనని అన్నారు. 'అయోధ్య నగరం ఒక పెండ్లి కూతురులా ముస్తాబయ్యింది. నగరంలోని పలు ప్రాంతాల్లో భజనలు, యజ్ఞాలు జరుగుతున్నాయి. మనం దేవలోకానికి వచ్చామా..? అనే అనుభూతి కలుగుతున్నది. అయోధ్యకు రావడం ఇష్టంలేని వారి గురించి మనమేమీ మాట్లాడలేం. ఇప్పుడు అయోధ్యలో ఉండటం నిజంగా చాలా బాగుంది' అని కంగనా రౌత్ చెప్పారు.

అయోధ్యలో రేపు జరగనున్న ప్రాణప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొనేందుకు కంగనా రనౌత్ అక్కడికి వెళ్లారు. తమిళనాడు నుంచి కూడా సూపర్‌స్టార్ రజినీకాంత్, యంగ్ హీరో ధనుష్ అయోధ్యకు బయలుదేరారు.

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న హీరోయిన్ శ్రియ

కలియుగ దైవం తిరుమల శ్రీవారిని ప్రముఖ టాలీవుడ్ హీరోయిన్ శ్రియ శరణ్ దర్శించుకున్నారు. ఈరోజు వీఐపీ నైవేద్య విరామ సమయంలో కుటుంబసభ్యులతో కలిసి ఆమె స్వామివారి సేవలో పాల్గొన్నారు. టీటీడీ ఆలయ అధికారులు ఆమెకి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం రంగనాయకుల మండపంలో పండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

అంతకుముందు వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో టాలీవుడ్ హాస్యనటుడు బ్రహ్మానందం, ప్రముఖ యాంకర్ సుమ, ఆమె కుమారుడు రోహన్, సింగర్ సునీత స్వామివారి సేవలో పాల్గొన్నారు.



# హనుమాన్' సినిమాపై బంఫర్ ఆఫర్.. ఒకటి కొంటే ఇంకో టికెట్

టాలీవుడ్ స్టార్ దర్శకుడు ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో వచ్చిన మోస్ట్ అవైటెడ్ మూవీ హనుమాన్ . తేజ సజ్జా కథా నాయకుడిగా నటించిన ఈ సినిమా ఇప్పటికే గ్లోబల్ లెవల్‌లో క్రేజ్ సంపాదించుకుంది. దేశవ్యాప్తంగా భారీ అంచనాల నడుమ జనవరి 12న ప్రేక్షకుల ముందుకొచ్చిన విషయం తెలిసిందే. ఇక ఈ సినిమాకు మొదటిరోజు నుంచే పాజిటివ్ టాక్ రావడంతో బాక్సాఫీస్ దగ్గర కలెక్షన్ల సునామీ సృష్టిస్తుంది.

ఇదిలావుంటే సినిమా ప్రేమికులకు మిరాజ్ సినిమాస్ యాజమాన్యం బంపర్ ఆఫర్ ప్రకటించింది. అయోధ్యలో నిర్మించిన రామమందిరంలో (%సూఎశీస్త్రఖు =ఖుఎ మీఖుఅఎఅతీ%) శ్రీరాముడు కొలువుదీరనున్న సందర్భంగా.. హనుమాన్ సినిమాపై ఆఫర్ ప్రకటించింది. రామ్ లల్లా ప్రారంభోత్సవం సందర్భంగా జనవరి 22 నాడు ఈ సినిమాకు 'బై వన్.. గెట్ వన్ (ఒకటి కొంటే ఇంకొకటి ఉచితం) ఆఫర్ ఇవ్వనున్నట్లు ప్రకటించింది. '%వీ×=సాజీదీూ+సా%' అనే కోడ్ ఉపయోగించి ఈ ఆఫర్‌ను వినియోగించుకోవచ్చని తెలిపింది. అయితే ఈ ఆఫర్ ఒక్కరోజు మాత్రమే అని తెలిపింది.

